

ఎవరోఒకరు.. ఎక్కడోచోట.. 2లో

సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ



suryaapragna71@gmail.com

బుధవారం 3 జూలై 2024

పేజీలు 8



# కొలువుల జాతర

SSC-CGL
17,727
ఉద్యోగాలు

SSC (MT)
8326 ఉద్యోగాలు


PNB 2700
ఉద్యోగాలు

IBPS 6128
ఉద్యోగాలు


AP TET ★ APPSC/TGPSC జనరల్ స్టడీస్ ★ SSC/ RRB రీజనింగ్




విశ్వవిజేత 2లో..




జాగ్రఫీ 6లో..




ఎకానమి 5లో..

## పోటీపరీక్షల ప్రత్యేకం

# ఎవరో ఒకరు..ఎక్కడోచోట..



1995మే నెల, మండుతున్న ఎండలు .. విజయవాడ నుండి నేను ఎక్కిన బస్సు సూర్యపేట వైపు దూసుకుపోతోంది. బహుశా సాయంత్రం ఐదు గంటలకు ఎక్కి ఉంటాను. బస్సు లేటయి తొమ్మిది గంటలకి సూర్యపేట చేరాను. ఆ మరుసటిరోజు నాకు ఆర్.కె. ఎల్.కె.డిగ్రీ కాలేజిలో హిస్టరీ లెక్చరర్‌కి ఇంటర్వ్యూ ఉంది. కొత్త ఊరు. ఇంతకుముందు ఎప్పుడూ వెళ్ళ లేదు. అతికష్టం మీద ఆ రాత్రి తలదాచు కోవటానికి ఒక లాడ్జికి వెళ్ళాను. రూములు అన్ని నిండిపోయాయి. ఒక్క రూమ్ కూడా ఖాళీ లేదు. 'రేపు ఇంటర్వ్యూలట కదా! చాలామంది వచ్చారు' అన్నాడు రూం బాయ్. ఎలాగయినా ఈ ఒక్కరాత్రికి ఒక్క రూం ఇప్పించండి అని బతిమిలాడాను. కాని అతను ఒక ఉపాయం చెప్పాడు. అదేంటంటే పూర్తి పైన ఖాళీ ఉంది. అక్కడికి వెళ్ళి పడుకో! అంటూ సలహా ఇచ్చాడు.

ఒకపక్క ఆకలి, చేతిలో బ్యాగు బరువు..మెట్లు ఎక్కి నాలగవ అంతస్థు పైన చూద్దును కదా!, బయట కాలుతీసి కాలు వేయలేని పరిస్థితిలో ఇంటర్వ్యూలకి వచ్చినవారు పడుకొని ఉన్నారు. రూమ్‌లు నిండిపోయి, ఎండాకాలమే కదా, అందుకని ఆరుబయట వరండాలో పైన ఓ వందమందికి పైగా పడుకొని ఉన్నారు. పరిశీలించి చూసాను. తలకింద బ్యాగుతో మూడంకె వేసి అందరూ పడుకొని ఉన్నారు. నేను కూడా వాళ్ళ పక్కన నేల తుడుచుకొని కండువా వేసుకొని తలకింద నా సర్టిఫికేట్ల బ్యాగు పెట్టుకొని పడుకునే ప్రయత్నం చేసాను. కానీ నాకు అస్సలు నిద్ర పట్టలేదు. నా జేబులో రూ.400 ఉన్నాయి. వాటికి రాత్రంతా కాపలా కాసాను.

అప్పుడు తెలిసింది నాకు జీవితం అంటే ఎంత కఠినంగా ఉంటుందో. అప్పటివరకూ యూనివర్సిటీ క్యాంపస్‌లో జాలీగా తిరుగుతూ, నొప్పిలేని జీవితాన్ని అనుభవించిన నేను ఒక్కసారి లెక్చరర్ ఇంటర్వ్యూ కొరకు సూర్యపేట రావడం, లాడ్జీ పరిస్థితులు గమనించి ఉక్కిరి బిక్కిరి అయ్యాను.

సృష్టి సిద్ధాంతం ప్రకారం తెల్లారింది. కాలకృత్యాలు తీర్చుకొని టక్ చేసుకొని లెక్చరర్‌లా ఫీలయిపోతూ ఇంటర్వ్యూలకి బయలుదేరాను. అడ్రస్సు కనుక్కుంటూ కాలేజీకి చేరుకున్నాను. తీరా అక్కడికి వెళ్ళి చూసేసరికి ఒక్క హిస్టరీ సబ్జక్టుకే ఓ 40మంది పైన వచ్చి ఉన్నారు. ప్రాణం తుస్సుమంది. మొదటిసారిగా జీవితంలో భయం వేసింది. నాకు తెలిసి ఆ ఇంటర్వ్యూకి హాజరయిన వారిలో నేనే వయసులో చిన్న అయి ఉంటాను. నా ఇంటర్వ్యూ సమయం వచ్చేటప్పటికి సాయంత్రం నాలుగయింది. మధ్యాహ్నం ఫుడ్ లేదు. ఎప్పుడు ఇంటర్వ్యూకి పిలుస్తారో టెన్షన్ కదా! ఇంటర్వ్యూకి వెళ్ళి వస్తోన్న వారి ముఖాల్లో కొందరివి నవ్వుతూ, మరికొందరివి సీరియస్‌గా కనపడుతున్నాయి.

ఎట్టకేలకు నేను ఇంటర్వ్యూ గదిలో ప్రవేశించాను. ఆర్.కె.ఎల్.కె. కళాశాల కరస్పాండెంట్ మేడం రాజ్యలక్ష్మి గారు నన్ను ఇంటర్వ్యూ చేసారు. అడిగిన అన్ని ప్రశ్నలకి (ఏవో ఒక మూడు తప్పించి) జవాబులు చెప్పాను. 'యు కెన్ గో' అన్నారామె. బయటికి వచ్చి చూసేటప్పటికి హిస్టరీ ఇంటర్వ్యూకి వచ్చిన నాతోపాటే ఉన్న కొలీగ్స్ ఒక నిర్ణయానికి వచ్చి ఉన్నారు. అదేంటంటే మాతోపాటు ఇంటర్వ్యూకి వచ్చిన వారిలో చాలా పెద్దాయన, (అతని బిడ్డలు ఇంటర్ చదువుతున్నారు). తను విజయవాడ శారదా కాలెజి నుండి వచ్చారు. అతను బాధల్లో ఉన్నారు.

**గవర్నమెంట్ జాబ్ రావాలంటే, ఒక్క సబ్జెక్ట్‌లో తోపు అయినంతమాత్రాన కుదరదు. మన క్యారెక్టర్ కూడా కరక్టుగా ఉండాలి. ఇప్పటి పిల్లల్లో కొంతమంది రాత్రిపగలు తేడా లేకుండా ఫోన్‌లో మాటలు. బిల్డింగ్ పైకెక్కి మరీ మైమింగ్ టైప్‌లో మాటలు.. ఏముంటుంది? మాట్లాడడానికి. టైమ్ వేస్ట్ కదా!? జీవితంలో స్థిరపడే దశలో ఈ లింకులన్నీ పెట్టుకుంటే మన లింకులు తెగిపోతాయి. తల్లిదండ్రులు నమ్మి హైదరాబాద్ పంపించారు. నెలకి జీతం లెక్కన మీకు డబ్బులు వేస్తున్న కలియుగ దైవాలు వారు. అలాంటి వారి సంతోషం కోసం ఒక్క జాబ్ కొట్టలేమా..? ఆలోచించండి....**



కనుక మనలో ఎవరికీ జాబ్ వద్దు, ఈ పెద్దాయనికి ఇప్పిద్దాం! అన్న మావారి నిర్ణయానికి నేను కూడా ఓటేశాను. అందరం కలిసి రాజ్యలక్ష్మి గారిని కలిసాం. విషయం చెప్పాం. ఈ పెద్దాయనకి పదేళ్ళ పైబడి సర్వీసుంది. కనుక ఇతనికి జాబ్ ఇవ్వండి అంటూ కరస్పాండెంట్ రాజ్యలక్ష్మి గారికి చెపుతుంటే ఆవిడ ఆశ్చర్యపోయి సరే అన్నారు. అపుడు జీతం నెలకు 1900. అది కూడా ఆయన సీనియర్ కాబట్టి.

2015మే నెల. సరిగ్గా ఇరవై సంవత్సరాల తరువాత నా కారు ఈసారి హైదరాబాద్ నుండి సూర్యాపేటకి వెళుతోంది. ఈసారి ఇంటర్వ్యూకి కాదు, ఇంటర్వ్యూ చేయడానికి. ఇరవై ఏళ్ళల్లో నా జీవితంలో ఎంత మార్పు వచ్చిందో చూడండి. ఈఇరవై ఏళ్ళల్లో లిటరల్‌గా చెప్పాలంటే గొడ్డులా కష్టపడ్డాను. హిస్టరీపై పట్టు సాధించాను. ఎకాడమీ ఆఫ్ హిస్టరీ అని హైదరాబాద్ అశోక్ నగర్‌లో 2000 సంవత్సరంలో పెట్టి వేలాది మందితో జాబ్‌లు కొట్టిస్తున్నాను. ఎన్నడూ లేనంత తృప్తిని అనుభవిస్తున్నాను. ఆ పరంపర ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. నా జీవితంలో జరిగిన అనేక సంఘటనల్లో ఇదీ ఒకటి.

ఇదంతా నేను ఎందుకు చెపుతున్నానంటే, జీవితం అంటే పులిమీద స్వారీ. పులిని దిగలేము. దిగామా తినేస్తుంది. ఇప్పటి పిల్లలయిన మీరు ఎలా ఉన్నారు? ఓర్పు ఉండడం లేదు. కుదురుగా చదవటం లేదు. దేనిపైనా స్పష్టత ఉండడం లేదు. కోపం ఎక్కువ. కామెంట్లు పెట్టేయడం ఎక్కువ. ఓవర్ నైట్‌లో ఏదయినా జరిగిపోవాలి. ఆలోచన కూడా తక్కువే ఉంది. ఏది మంచి? ఏది చెడు అనే విచక్షణ కూడా తగ్గిపోతోంది. ఈ లక్షణాలుంటే గవర్నమెంట్ గిరి రావడం కష్టం అయిపోతుంది. చివర వరకునూ నిలబడలేరు.

చూడండి! మనకు గవర్నమెంట్ జాబ్ రావాలంటే, ఒక్క సబ్జెక్ట్‌లో తోపు అయినంతమాత్రాన కుదరదు. మన క్యారెక్టర్ కూడా కరక్టుగా ఉండాలి. ఇప్పటి పిల్లల్లో కొంతమంది రాత్రిపగలు తేడా లేకుండా ఫోన్‌లో మాటలు. బిల్డింగ్ పైకెక్కి మరీ మైమింగ్ టైప్‌లో మాటలు.. ఏముంటుంది? మాట్లాడడానికి. టైమ్ వేస్ట్ కదా!? జీవితంలో స్థిరపడే దశలో ఈ లింకులన్నీ పెట్టుకుంటే మన లింకులు తెగిపోతాయి. తల్లిదండ్రులు నమ్మి హైదరాబాద్ పంపించారు. నెలకి జీతం లెక్కన మీకు డబ్బులు వేస్తున్నారు. మధ్యమధ్యలో మళ్ళీ ఫోన్‌పే చేయించుకుంటున్నారు. మీరు బాగుంటే చూడాలనే తాపత్రయం కలిగిన పిచ్చోళ్ళు తల్లిదండ్రులు. మీరు జాబ్ కొట్టగానే పది ఊళ్ళకి, వారు అడగకపోయినా చెప్పి వచ్చే వారు తల్లిదండ్రులు. కలియుగ దైవాలు వారు. వారి సంతోషం కోసరం ఒక్క జాబ్ కొట్టలేమా? ఆలోచించండి.

మహావీరుడు అంటే యుద్ధంలో వేలాది మందిని చంపి మృత్యు కిరీటాన్ని తలపై పెట్టుకునేవాడు కాదు, మహావీరుడు అంటే అరిషడ్వర్గాలను (కామ,క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు) నిర్జింప చేసినవాడు. మనలోని లోపాలను మనం సరిదిద్దుకుంటే మనం కూడా మహావీరులమే. ఇది ఎవరికోసమో కాదు. మన కోసమే. మన బాగు కోసమే. ఇప్పుడు మీరు వయసుమీద ఉన్నారు. ఏదయినా చేయగలమనే ధీమా మీకు ఉంటుంది, ఉంది. అదే ధీమాని జాబ్ కొట్టడం పైన పెట్టండి. జాబ్ ఎలా రాదో చూద్దాం. బైబిల్‌లో ఒక సూక్తి ఉంది...'అడగండి.. ఇవ్వబడుతుంది' అని. భగవద్గీతలో మరో సూక్తి ఉంది. ఒక గొప్ప విజయసాధనకు తొలుత అనేక ఇబ్బందులు, సమస్యలు వస్తాయి అని. వచ్చేది మీరు స్థిరపడటానికి అన్న విషయాన్ని మరువకండి.

అసలు ముందు ఈర్ష్య తగ్గించుకోవాలి. సివిల్స్, గ్రూప్స్ కొట్టిన వాళ్ళను చూసి చాలా మందిలో ఈర్ష్య కలుగుతుంది. దీనిని తగ్గించుకోవాలి. ఈర్ష్యకి బదులుగా స్ఫూర్తి తీసుకోవాలి. మనమూ ఆ స్థాయికి చేరాలి అనే పట్టుదల కావాలి, రావాలి. అంతేగాని బాధ పడుతూ కూర్చోవద్దు. మనకీ ఒకరోజు వస్తుంది. ఆ రోజున మనమేంటో నిరూపించుకోవాలి. చాలా సందర్భాల్లో మనం మనకన్నా పెద్దవారిని, మరియు మనతో అసలు సంబంధం లేని వ్యక్తుల ఎదుగుదలను చూసి కూడా ఈర్ష్య పడుతుంటాం. ఇది తప్పు. ముందు మన స్థానాన్ని మనం బేరీజు వేసుకోవాలి. వాస్తవాల పునాదులపై బతకాలి. ఈ ఆర్టికల్ ముగించే సమయానికి మీకు నేను చెప్పేది ఒక్కటే. **మీరు మీరంగంలో పని చేసుకుంటూ పోండి. ఎవరో ఒకరు, ఏదో ఒకరోజు మిమ్ములను గుర్తిస్తారు. ఆ గుర్తింపు ఎంత గొప్పగా ఉంటుందంటే కొన్ని తరాలు గుర్తు పెట్టుకునేలాగ.**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# విశ్వ విజేత భారత్

భారతదేశం టి20 ప్రపంచ కప్‌క్రికెట్‌లో విజేతగా నిలిచింది. దశాబ్దకాలంగా అందినట్టే అందుతూ చేజారుతున్న ఐసీసీ ట్రోఫీ ఎట్టకేలకు భారత్ సొంతమైంది. 2011లో ధోనీ సారథ్యంలో వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఐదు సార్లు ఫైనల్ వరకూ చేరినా కప్పు మాత్రం దక్కలేదు. గత ఏడాది వన్డే ప్రపంచకప్‌లో అద్భుతంగా ఆడినప్పటికి ఆఖరిమెట్టుపై బోల్తాపడి చేతులదాకా వచ్చిన ట్రోఫీని కంగారూలు తన్నుకుపోవటంతో అభిమా నుల హృదయం ముక్కలయింది. ఈసారి టీ20 వరల్డ్ కప్‌లో అజేయంగా ఫైనల్స్ చేరిన భారత జట్టు ఫైనల్‌లో ఓ దశలో ఓటమి భయం వెంటాడినా, సమిష్టి ఆట తీరుతో సఫారీలను మట్టికరిపించింది. కోట్లాది అభిమా నులను ఆనంద పారవశ్యంలో ముంచుతూ టీ20 వరల్డ్ కప్‌ను ముద్దాడింది.

వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి బంతి వరకూ నరాలుతెగే ఉత్కంఠతో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. పొట్టి ఫార్మాట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంతవరకు ఇదే అత్యధిక స్కోరు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేయగలిగారు.

అర్థసెంచరీతో జట్టు విజయంలో కీలకమైన కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', టోర్నీలో 15 వికెట్లతో అత్యంత పొదుపుగా బౌల్ చేసిన బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' లభించాయి.

- పురుషుల క్రికెట్‌లో భారత్ ఐసీసీ కప్‌ను అందుకోవడం ఇది నాలుగోసారి. వన్డే క్రికెట్‌లో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా(1983,2011) నిలిచిన భారత్, T-20 ఫార్మాట్‌లో కూడా రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా(2007,2024) నిలిచింది.
- వెస్టిండీస్, ఇంగ్లండ్ తర్వాత రెండుసార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన మూడో జట్టు భారత్.




- టీ20 ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండా ట్రోఫీ నెగ్గిన జట్టు భారత్
- టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇదే అత్యధిక స్కోరు.
- టీ20 కెప్టెన్‌గా రోహిత్‌కు ఇది 50వ విజయం.
- ప్రైజ్‌మనీ గా విజేత భారత్‌కు రూ.20.40 కోట్లు, రన్నరప్ దక్షిణాఫ్రికాకు రూ.10.67 కోట్లు వచ్చాయి.
- భారత బౌలర్ అర్షదీప్ సింగ్, ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ ఫారుకీలు 17 వికెట్లు సాధించారు.

'ప్రపంచకప్ గెలిచినందుకు భారత జట్టుకు అభినందనలు. క్లిష్ట పరిస్థితులలో టోర్నీ ఆసాంతం జట్టు అత్యుత్తమ నైపుణ్యాలను ప్రదర్శించింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడారు. వెల్ డన్, టీమ్‌ఇండియా'

**– ద్రౌపది ముర్ము, రాష్ట్రపతి**

'చాంపియన్స్! టీ20 ప్రపంచకప్‌ను భారత్ స్వదేశానికి తీసుకొచ్చింది. మిమ్మల్ని చూసి దేశం గర్విస్తోంది. ఈ మ్యాచ్ చరిత్రాత్మకం'

**– నరేంద్ర మోదీ, ప్రధాని**

# కొలువుల జాతర

SSC

IBPS

**గ్రాడ్యుయేట్లకు కలల కొలువులనందించే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ 2024 ద్వారా 17,727 గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, కార్యాలయాల్లో 8326 పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ మరో ప్రకటన విడుదల చేసింది. మరోవైపు బ్యాంకింగ్ రంగంలో కొలువుల జాతర మొదలైంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ దేశ వ్యాప్తంగా పీఎన్‌బీ శాఖల్లో 2,700 అప్రెంటిస్ ఖాళీల భర్తీ చేయనుంది. ఐబీపీఎస్ 6128 క్లర్క్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది.**

### స్టాఫ్ సెలక్షన్ కమిషన్ CGL నోటిఫికేషన్

దేశంలో గ్రాడ్యుయేట్లు ఎంతో ఆసక్తితో ఎదురు చూసే ఉద్యోగాలలో SSC CGL ముఖ్యమైనది. అధిక సంఖ్యలో ఉద్యోగాలు, ఆకర్షణీయమైన వేతనం, పదోన్నతులు దీనికి కారణం. అందుకే గత సంవత్సరం 7500 ఖాళీలకు 24 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఈసారి ఖాళీలు 17,727 ఉండటంతో ఉద్యోగార్థులు దీనిపై దృష్టి సారించారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ - 2024కు ప్రకటన విడుదలైంది. ఈ పరీక్ష ద్వారా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లోని గ్రూప్-బీ, గ్రూప్-సీ విభాగాల్లోని ఖాళీలను భర్తీ చేయనున్నారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లోని మొత్తం 17,727 గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లోని ఖాళీలను భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏదైనా డిగ్రీ విద్యార్హత ఉన్న అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. టైర్-1, టైర్-2 తదితర పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**ఏఏ ఉద్యోగాలు...**

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్,ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్,ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, సబ్ ఇన్‌స్పెక్టర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, రిసెర్చ్ అసిస్టెంట్, జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్, సబ్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్, ఆడిటర్, అకౌంటెంట్, అకౌంటెంట్/ జూనియర్ అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్/ సార్టింగ్ అసిస్టెంట్, సీనియర్ సెక్రెటేరియంట్ అసిస్టెంట్/ అప్పర్ డివిజన్ క్లర్క్,సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, టాక్స్ అసిస్టెంట్ మొదలైనవి.

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.

**ఎంపిక విధానం:** టైర్-1, టైర్-2 తదితర పరీక్షల ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుంది.

**దరఖాస్తుఫీజు:**100, ఎస్సీ/ఎస్టీ/ మహిళలు/ దివ్యాంగులు/ ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

**దరఖాస్తులు ప్రారంభ తేదీ:** జూన్ 24, 2024

**దరఖాస్తులకు చివరి తేదీ:** జులై 24, 2024

**టైర్-1 పరీక్ష విధానం**

జనరల్ ఇంటిలిజెన్స్ అండ్ రీజనింగ్ (25 ప్రశ్నలు/ 50 మార్కులు). జనరల్ అవేర్‌నెస్ (25 ప్రశ్నలు/ 50 మార్కులు),క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (25 ప్రశ్నలు/ 50 మార్కులు) ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ (25 ప్రశ్నలు/ 50 మార్కులు).

వివరాలకు అభ్యర్థులు https://ssc.nic.in వెబ్‌సైట్ చూడొచ్చు.

### పదో తరగతితో 8326 ఉద్యోగాలు...

కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలు/ కార్యాలయాల్లో 8326 పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. వీటిలో మల్టీ టాస్కింగ్ (నాన్ టెక్నికల్)స్టాఫ్ 4887, హవల్దార్ (గ్రూప్ సీ నాన్ మినిస్టీరియల్)- 3439 ఖాళీలు ఉన్నాయి. జనరల్ సెంట్రల్ సర్వీస్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్ తదితర విభాగాల్లో ఈ ఖాళీలున్నాయి. 10వ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తిగల అభ్యర్థులు జులై 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.



**పోస్టుల వివరాలు**

మల్టీ-టాస్కింగ్ (నాన్-టెక్నికల్) స్టాఫ్(గ్రూప్-సీ నాన్ గెజిటెడ్, నాన్‌మినిస్టీరియల్) పోస్టులు : 4,887

హవల్దార్ (గ్రూప్-సి నాన్ గెజిటెడ్, నాన్ మినిస్టీరియల్) పోస్టులు : 3,439

మొత్తం ఖాళీల సంఖ్య : 8,326

**అర్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి 10వ తరగతి/ మెట్రిక్యులేషన్ లేదా తత్సమానం ఉత్తీర్ణులై ఉండాలి.

**వయోపరిమితి:** 01-08-2024 నాటికి పోస్టులను అనుసరించి 18-25, 18-27 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వయో సడలింపు ఉంటుంది.

**ఎంపిక విధానం:** ఎంటీఎస్ ఖాళీలకు సెషన్-1, 2 కంప్యూటర్ ఆధారిత పరీక్షలు, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా, హవల్దార్ ఖాళీలకు కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**కంప్యూటర్ ఆధారిత పరీక్ష:** సెషన్-I: న్యూమరికల్ అండ్ మ్యాథమెటికల్ ఎబిలిటీ (20 ప్రశ్నలు/ 60 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ (20 ప్రశ్నలు/ 60 మార్కులు). సెషన్-II: జనరల్ అవేర్‌నెస్ (25 ప్రశ్నలు/ 75 మార్కులు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ (25 ప్రశ్నలు/ 75 మార్కులు) ఉంటుంది. పరీక్ష కాల వ్యవధి ప్రతి సెషన్ 45 నిమిషాలు ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు:** రూ.100. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయనగరం, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ లో అప్లయ్ చేసుకోవాలి.

**ముఖ్యమైన తేదీలు:**

దరఖాస్తులు ప్రారంభ తేదీ: జూన్ 27, 2024

దరఖాస్తులకు చివరితేదీ: జులై 31, 2024

ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు చివరి తేదీ: ఆగస్టు 1, 2024

దరఖాస్తు సవరణ తేదీలు: ఆగస్టు 16, 17 తేదీల్లో

కంప్యూటర్ ఆధారిత పరీక్ష పరీక్షల నిర్వహణ: అక్టోబర్/ నవంబర్ 2024.

వెబ్‌సైట్: https://ssc.gov.in

### పీఎన్‌బీ శాఖల్లో 2,700 అప్రెంటిస్ ఖాళీలు

న్యూఢిల్లీలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ భారీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా దేశ వ్యాప్తంగా పీఎన్‌బీ శాఖల్లో 2,700 అప్రెంటిస్ ఖాళీల భర్తీ చేయనుంది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 27 తెలంగాణలో 34 ఖాళీలున్నాయి. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జులై 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన సమాచారం :**

మొత్తం అప్రెంటిస్ ఖాళీలు : 2,700

**అర్హత:** ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉత్తీర్ణత.

**వయస్సు:** 30.06.2024 నాటికి 20 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, బీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.

**స్టైపెండ్:** నెలకు రూరల్/ సెమీ అర్బన్ ప్రాంతానికి రూ.10,000, పట్టణ ప్రాంతానికి రూ.12,000, మెట్రో ప్రాంతానికి రూ.15,000 ఉంటుంది.

**శిక్షణ వ్యవధి:** ఏడాది కాలం శిక్షణ ఉంటుంది.

**ఎంపిక ప్రక్రియ:** ఆన్‌లైన్ రాత పరీక్ష, లోకల్ లాంగ్వేజ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఉంటుంది.

**ఆన్‌లైన్ రాత పరీక్ష:** జనరల్/ ఫైనాన్షియల్ అవేర్‌నెస్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), జనరల్ ఇంగ్లిష్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), క్వాంటిటేటివ్ అండ్ రీజనింగ్ ఆప్టిట్యూడ్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), కంప్యూటర్ నాలెడ్జ్ (25 ప్రశ్నలు- 25 మార్కులు). పరీక్ష కాల వ్యవధి 60 నిమిషాలుగా ఉంటుంది. ఈ పరీక్ష ఇంగ్లిష్/హిందీ భాషల్లో ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు:** జనరల్/ ఓబీసీలకు రూ.944. మహిళలు/ ఎస్సీ/ ఎస్టీలకు రూ.708. దివ్యాంగులకు రూ.472.

**దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.

**ముఖ్యమైన తేదీలు:**

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభ తేదీ: జూన్ 30, 2024

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: జులై 14, 2024

ఆన్‌లైన్ పరీక్ష తేదీ: జులై 28, 2024.

### IBPS 6128 క్లర్క్ ఉద్యోగాలకు నోటిఫికేషన్

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (IBPS) 2025-2026 సంవత్సరానికి సంబంధించి కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 6128 క్లర్క్ పోస్టులను భర్తీ చేయనుంది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో క్లర్క్ పోస్టుల భర్తీ చేపట్టనుంది. ఈ పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ ఖాళీలున్నాయి. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో జులై 1వ తేదీ నుంచి 21 తేదీల మధ్య దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టులో ప్రిలిమ్స్, అక్టోబర్‌లో మెయిన్స్ నిర్వహించనున్నారు.

**ఐబీపీఎస్ క్లర్క్స్ పోస్టులు ముఖ్య సమాచారం :**

ఐబీపీఎస్ క్లర్క్స్ పోస్టులు : 6128

**అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి.

**వయసు:** అభ్యర్థుల వయసు 20-28 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక విధానం:** ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**ఏపీ బ్యాంకులలో ఉద్యోగాలు :**

బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఇండియన్ బ్యాంక్ తదితర బ్యాంకుల్లో ఈ ఖాళీలున్నాయి.

**దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్

**ముఖ్యమైన తేదీలు :**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం తేదీ: జులై 1, 2024

దరఖాస్తులకు చివరితేదీ: జులై 21, 2024

ప్రీ-ఎగ్జామ్ ట్రైనింగ్ నిర్వహణ తేదీలు: ఆగస్టు 12 నుంచి 17 వరకు.

ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: ఆగస్టు 24, 25, 31

ప్రిలిమినరీ పరీక్ష ఫలితాల విడుదల: సెప్టెంబర్, 2024.

ఆన్‌లైన్‌మెయిన్ పరీక్షతేదీ: అక్టోబర్, 2024. వివరాలకు అభ్యర్థులు https://www.ibps.in/ వెబ్‌సైట్ చూడొచ్చు.

### ఏపీ టెట్ నోటిఫికేషన్

ఏపీలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈనేపథ్యంలో తాజాగా బీఈడీ, డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు ఇటీవల టెట్‌లో ఫెయిలైన వారికి మరో అవకాశం కల్పిస్తూ కొత్తగా టెట్ నిర్వహించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TET 2024) నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీ టెట్ నోటిఫికేషన్, తేదీలు, సిలబస్ ఇతర పూర్తి వివరాలకు https:// cse.ap.gov.in లేదా https://aptet.apcfss.in వెబ్‌సైట్ చూడండి.

AP TET, DSC SPECIAL 10 జులై ప్రజ్ఞ సంచికలో..

### AP TET 2024 షెడ్యూల్ :

ఏపీ టెట్ 2024 నోటిఫికేషన్ విడుదల: జులై 2

ఫీజు చెల్లింపు: జులై 3 నుంచి 16 వరకు

ఆన్‌లైన్ దరఖాస్తులు: జులై 4 నుంచి 17వరకు

జులై 16 నుంచి ఆన్‌లైన్ మాక్ టెస్టులు

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్: జులై 25 నుంచి

పరీక్షలు: ఆగస్టు 5 నుంచి 20వరకు (రెండు సెషన్లలో)

ప్రొవిజనల్ కీ విడుదల: ఆగస్టు 10, 2024

ప్రాథమిక కీపై అభ్యంతరాల స్వీకరణ: ఆగస్టు 11 నుంచి 21వరకు

ఫైనల్ కీ విడుదల: ఆగస్టు 25, 2024

ఏపీ టెట్ ఫలితాలు విడుదల: ఆగస్టు 30, 2024

# APPSC TGPSC జనరల్ స్టడీస్ PREVIOUS PAPERS

## TGPSC Group-I GENERAL STUDIES (Prelims)

(గత వారం తరువాయి...)

**42. పాలనలో నైతికతను పాటించేందుకు రెండవ పరిపాలనా సంస్కరణల కమిషన్ తన నివేదికలలో కింది వాటిలో ఏ చర్యలను సూచించింది?**

ఎ. నష్ట పరిహారం చెల్లించడం అవినీతికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత

బి. జనజాగరణ కర్తల రక్షణ

సి. శాసన సభ్యుల ఆధ్వర్యంలో విచక్షణ నిధులను కొనసాగించడం

డి. అధికార రహస్యాల చట్ట పునరుద్ధరణ

సరైన సమాధానం ఎంచుకొనుము

1. ఎ , సి మాత్రమే 2. ఎ , బి మాత్రమే
3. ఎ,బి , డి మాత్రమే 4. సి , డి మాత్రమే

**43. ఈ క్రింది వాటిలో ఏది తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన విషు&ణకుండినుల కాలంనాటి మహాసాంఘిక కేంద్రము?**

1. కీసర 2. భావపురి
3. ఇంద్రపాలనగరం 4. కాళ్లచెరువు

**44. క్రింది వ్యాఖ్యలను పరిగణించుము:**

ఎ. నృత్తరత్నావళి లో జయపసేనాని కొల్లాట అనే నృత్యరీతిని ప్రస్తావించాడు.

బి. ఈ నృత్యాన్ని తెలంగాణలో దొమ్మరులు ప్రదర్శించేవారు.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?

1. బి మాత్రమే 2. ఎ మాత్రమే 3. ఎ మరియు బి రెండూ కావు 4. ఎ మరియు బి రెండూ

**45. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :**

ఎ. బద్దెగశ్వర దేవాలయము వేములవాడలో నిర్మించబడినది.

బి. ప్రాకృత భాషలో రచింపబడిన 'కళ్యానకారక' అను గ్రంథము వైద్యమునకు సంబంధించినది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?

1. బి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ , బి రెండూ కావు 4. ఎ , బి రెండూ

**46. కింది రచయితలను వారి రచనలతో సరిపోల్చండి :**

| రచయిత | రచన |
|---|---|
| ఎ. సింగమనాయకుడు | 1. చందోదర్పణం |
| బి. పెద్దన | 2. విక్రమార్క చరిత్ర |
| సి. అనంత | 3. రత్నపాంచాలిక |
| డి. జక్కన | 4. కావ్యలంకార చూడామణి |

సరైన సమాధానం ఎంచుకొనుము :

1. ఎ-3, బి-4, సి-2, డి-1
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-3, బి-4, సి-1, డి-2

**47. మొహర్రం నెలలో గోల్కొండను సందర్శించిన ఏ విదేశీ యాత్రికుడు షియా మరియు సున్ని ముస్లీం వర్గాల మధ్య సంఘర్షణాలను గురించి తెలిపినాడు?**

1. జీన్-బాప్టిస్ట్ ట్రావెర్నియర్
2. జీన్ డి థెవనాట్
3. డ్యూరెట్ బార్బోసా
4. ఫ్రాంకోయిస్ బెర్నియార్

**48. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :**

ఎ. కుతుబ్ షాహీల వాస్తుశిల్పశైలి, పర్షియన్, హిందూ మరియు మొఘలుల మిశ్రమ శైలి.

బి. హిందూ ఇతిహాసాలలోని చిత్రాలు మరియు చిహ్నములు బాలా హిస్సార్ దర్వాజా పైన విశేషముగా ఉన్నవి.

సి. అబుల్ హసన్, పాలనలో అనంతగిరిలోని దేవాలయము పునరుద్ధరించబడినది.

డి. షియాల ఐదు చిహ్నము చార్ కమాన్స్‌ల పైన చెక్కబడింది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి?

1. బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. బి మరియు డి మాత్రమే
4. ఎ,సి మరియు డి మాత్రమే

**49. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :**

ఎ. పంపకవి యొక్క విక్రమార్జున విజయము ముదిగొండ చాళుక్యుల గురించి కొంత తెలుపుతుంది.

బి. క్రివ్వక శాసనము ముదిగొండ చాళుక్యులు మరియు రాష్ట్రకూటల మధ్య సంఘర్షణల గురించి తెలుపుతుంది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?

1. బి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ , బి రెండూ కావు 4. ఎ , బి రెండూ

**50. ఈ క్రింది వారిలో ఎవరు ప్రతాపరుద్ర యశోభూషణం గ్రంథ రచయిత?**

1. మల్లినాథుడు 2. విద్యానాథుడు
3. సాకల్యమల్ల 4. ఈశ్వరసూరి



**51. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :**

ఎ. శ్రీశైలంలో మల్లిఖార్జున దేవుడిని చెంచురామయ్య అని పిలిచేవారు.

బి. తిక్కన తన గ్రంథమయిన మహాభారతములో హరిహర ఆరాధనను బోధించెను.

సి. అనంతరుంధతి వ్రతము కాకతీయుల కాలంలో ముఖ్యమైన కార్యక్రమం

డి. పండితారాధ్య మఠము తిరుపతిలో ఉండేది.

పై వాఖ్యలలో ఏవి సరైనవి?

1. ఎ , సి మాత్రమే 2. ఎ మరియు బి మాత్రమే
3. సి, డి మాత్రమే 4. బి మరియు సి మాత్రమే

**52. హైదరాబాద్‌లో ఈ క్రింది సంస్థల ప్రారంభము ప్రాతిపదికగా వరుస క్రమంలో వ్రాయుము**

ఎ. ఇంజనీరింగ్ స్కూల్

బి. సేంట్ జార్జెస్ గ్రామర్ స్కూలు

సి. మదరసా-ఇ-ఆలియా

డి. దారుల్-ఉలూమ్ ఓరియంటల్ హైస్కూల్

సరైన క్రమాన్ని ఎంచుకోండి :

1. డి,బి,సి,ఎ 2. బి,డి,ఎ,సి
3. ఎ,బి,సి,డి 4. బి,సి,డి,ఎ

**53. క్రింది వాటిలో సరి అయిన జతను గుర్తించుము**

1. కోదాటి నారాయణ రావు - బాలసుందరి
2. సురవరం ప్రతాపరెడ్డి - గోల్కొండ పండితుల సంచిక
3. రాళ్ళపల్లి అనంతకృష్ణ శాస్త్రి - పల్లెపాటలు
4. పున్న అంజయ్య - నీలగిరి కవుల సంచిక

**జవాబులు :**
42)1, 43)3, 44)4, 45)4, 46)4, 47)2, 48)3, 49)2, 50)2 51)2 52)2 53)3

## APPSC Dy EO GENERAL STUDIES

(గత వారం తరువాయి...)

**24. ఈ ప్రశ్నలో ఒక ప్రకటన దాని తర్వాత రెండు తీర్మానాలు ఇవ్వబడ్డాయి. ఇవ్వబడిన నాలుగు ఎంపికల నుండి సరైన ప్రతిస్పందనను ఎంచుకోండి.**

ప్రకటన : ధ్వని ఒక యాంత్రిక తరంగం మరియు దాని ప్రసారం కోసం ఒక పదార్థ యానకం అవసరం.

తీర్మానం : శూన్యం ద్వారా ధ్వని ప్రయాణించదు.

2. ధ్వని ప్రయాణించే అత్యంత సాధారణ యానకం గాలి.

1. తీర్మానం (1) మాత్రమే సరైనది.
2. తీర్మానం (2) మాత్రమే సరైనది.
3. తీర్మానం (1) మరియు (2) రెండూ సరైనవే.
4. తీర్మానాలు ఏవీ సరైనవి కావు.

**25. ఉడ్జ్ చర్యలో పొడి ఈథెరియల్ (తేమలేని) ద్రావణం లో .............. లోహంతో చర్య జరగడం వలన ఆల్కైల్ హాలైడ్‌లు అధిక ఆల్కేన్‌లను ఏర్పరుస్తాయి.**

1. సోడియం 2. కాల్షియం
3. పొటాషియం 4. లిథియం

**26. కులీ కుతుబ్‌షా ఆంధ్రాలో ఎన్ని సంవత్సరాలు పాలించాడు?**

1. 30 సం.లు 2. 31 సం.లు.
3. 32 సం.లు 4. 33 సం.లు

**27. కుతుబ్‌షాహీ పాలకుల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరు ఏది?**

1. పర్యాటకం 2. భూ ఆదాయం
3. కస్టమ్ బకాయిలు 4. భూస్వామ్య పన్నులు

**28. ఆంధ్రప్రదేశ్‌లో కుతుబ్‌షాహీ పాలకుల కాలంలో మహాసిబ్‌లు లేదా ముస్తాసిబ్‌లు ఎవరు?**

1. ప్రజా నైతికతకు ఇన్‌ఛార్జి
2. ప్రధాన న్యాయమూర్తి
3. తారాఫ్ అధిపతి
4. సివిల్ కేసుల ఇన్‌ఛార్జ్

**29. 1611 సి.ఇ.లో మచిలీపట్నంలో వాణిజ్య కేంద్రాలను స్థాపించడానికి ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీని అనుమతించినకుతుబ్‌షాహీ పాలకుడు ఎవరు?**

1. జంషీద్ కులీ 2. ముహమ్మద్ కులీ
3. అబ్దుల్లా కుతుబ్ షా 4. ఇబ్రహీం కుతుబ్ షా

**30. సామాజిక సంస్కరణ ఉద్యమాన్ని ప్రారంభించిన మొదటి తెలుగు మాట్లాడే ప్రాంతం ఆంధ్రలోని ఈ జిల్లాల్లో ఏది?**

1. విశాఖపట్నం 2. తూర్పు గోదావరి
3. విజయనగరం 4. ఏలూరు

**31. భారతీయ నాయకులు మరియు బ్రిటీష్ వారి మధ్య మొదటి రౌండ్ టేబుల్ సమావేశం ఏ సంవత్సరంలో జరిగింది?**

1. 1919 2. 1923
3. 1928 4. 1930

**32. శాసనోల్లంఘన ఉద్యమాన్ని మహాత్మాగాంధీ ఎప్పుడు ఉపసంహరించుకున్నారు?**

1. ఏప్రిల్ 1932 2. జూన్ 1933
3. ఏప్రిల్ 1934 4. ఆగష్టు 1935

**33. క్రింది వారిలో ప్రత్యేకించి సహాయ నిరాకరణ ఉద్యమం లో చురుకుగా ఉన్న తూర్పు బెంగాల్‌కు చెందిన న్యాయవాది ఎవరు?**

1. చిత్తరంజన్‌దాస్ 2. సుభాష్ చంద్రబోస్
3. సి. రాజగోపాలచారి 4. అసఫ్ అలీ

**34. సామాజిక మరియు మత సంస్కరణ ఉద్యమాలు మరియు అవి స్థాపించబడిన సంవత్సరాలకు చెందిన క్రింది నిలువు వరుస 1 మరియు 2 ని జతపరచండి**

| వరుస 1 (సామాజిక మరియు మత సంస్కరణ ఉద్యమాలు) | వరుస 2 (సంవత్సరంలో స్థాపించబడినది) |
|---|---|
| ఎ. సత్య-శోధక సమాజం | 1. 1875 |
| బి. వేద సమాజం | 2. 1903 |
| సి. శ్రీ నారాయణ ధర్మపరిపాలన యోగం | 3. 1864 |
| డి. ఆర్యసమాజం | 4. 1873 |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-4, సి-1, డి-3
3. ఎ-4, బి-3, సి-2, డి-1
4. ఎ-2, బి-3, సి-1, డి-4

**35. ఈ ప్రశ్నలో ఒక ప్రకటన, దానికింద రెండు తీర్మానాలు ఇవ్వబడ్డాయి. ఇవ్వబడిన నాలుగు ఎంపికల నుండి సరైన ప్రతిస్పందనను ఎంచుకోండి.**

ప్రకటన : 1906లో, ఢాకా నవాబ్ ఆగాఖాన్ మరియు నవాబ్ మొహ్సిన్-ఉల్-ముల్క్ నాయకత్వంలో ఆల్ ఇండియా ముస్లీం లీగ్ స్థాపించబడినది.

తీర్మానం :

1. బెంగాల్ విభజనకు ఆల్ ఇండియా ముస్లీం లీగ్ మద్దతు ఇచ్చింది.

2. ఆలిండియా ముస్లీం లీగ్ ప్రత్యేక ముస్లిం ప్రయోజనాల నినాదాన్ని లేవనెత్తింది. ప్రత్యేక ఓటర్లు మరియు ప్రభుత్వ సేవల్లో ముస్లింలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది.

1. తీర్మానం (1) మాత్రమే సరైనవి
2. తీర్మానం (2) మాత్రమే సరైనది
3. తీర్మానం (1) మరియు (2) రెండూ సరైనవి
4. తీర్మానాలు ఏవీ సరైనవి కావు.

**36. చివరి మౌర్య రాజు అతని సర్వ సైన్యాధ్యక్షుడు ............ చేత చంపబడ్డాడు.**

1. దత్తమిత్ర శుంగ 2. విభూతి శుంగ
3. పుష్యమిత్ర శుంగ 4. ఇంద్రభట్టారిక శుంగ

**37. 1000 బి.సి. నుండి 600 బి.సి. వరకు గంగా మైదానంలో కనుగొనబడిన కుండలను ................ కుండలు అంటారు.**

1. పెయింటెడ్ బ్లాక్ వేర్ 2. పెయింటెడ్ గ్రే వేర్
3. పెయింటెడ్ వైట్ వేర్ 4. పెయింటెడ్ బ్రౌన్ వేర్

**38. తమిళనాడులోని సెంబూర్ వంటి ప్రాచీన శిలా యుగానికి చెందిన అనేక భారతీయ ప్రదేశాలలో రాతి పనిముట్లను ఉత్పత్తి చేయడానికి వీటిలో ఉపయోగించే సాంకేతికత ఏది?**

1. లాకోయిడ్ సాంకేతికత
2. లెవల్లోయిస్ సాంకేతికత
3. ప్లానోయిడ్ సాంకేతికత
4. హెూలోయిస్ సాంకేతికత

**జవాబులు :**
24)3, 25)1, 26)2, 27)2, 28)1, 29)2, 30)2, 31)4, 32)3 33)1 34)3, 35)4, 36)3, 37)2, 38)2.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**26. కింది వానిలో ఏది డంకెల్ ప్రతిపాదనలతో అనుబంధించబడినది?**
ఎ. ప్రపంచ వాణిజ్యసంస్థ బి. ఐక్యరాజ్య సమితి
సి. ప్రపంచబ్యాంక్ డి. అంతర్జాతీయ ద్రవ్యనిధి
జవాబు ః ఎ

**27. అంతర్జాతీయ ద్రవ్యనిధి యస్‌డిఆర్ గణనలో కింది వానిలో ఏ కరెన్సీ చేర్చబడలేదు?**
ఎ. పౌండ్ స్టెర్లింగ్ బి. రూపాయి
సి. యెన్ డి. యువాన్
జవాబు ః బి

**28. ఒక దేశం యొక్క బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ ప్రతికూలంగా ఉంటే ఏ సంస్థ ఆ దేశానికి సహాయ పడుతుంది?**
ఎ. ఆసియా అభివృద్ధి బ్యాంకు
బి. ప్రపంచ బ్యాంకు సి. ప్రపంచ వాణిజ్య సంస్థ
డి. అంతర్జాతీయ ద్రవ్యనిధి
జవాబు ః డి

**29. ఈ క్రింది వానిలో ప్రత్యేక డ్రాయింగ్ హక్కులను (యస్‌డిఆర్) ఎవరు జారీ చేస్తారు?**
ఎ. అంతర్జాతీయ ద్రవ్యనిధి బి. జిఎటిటి
సి. డబ్ల్యుటిఓ డి. ఐబిఆర్‌డి
జవాబు ః ఎ

**30. ఈ క్రింది వాటిలో ఐఎమ్ఎఫ్‌లో తాజా సభ్యదేశం ఏది?**
ఎ. సెర్బియా బి. నౌరు
సి. ఇరాన్ డి. తువాలు
(జవాబు ః బి)

**31. ప్రపంచీకరణ వల్ల ఏ భారతీయ పరిశ్రమలు దెబ్బతిన్నాయి?**
ఎ. బొమ్మల తయారీ బి. ఐటి పరిశ్రమ
సి. జనుము డి. సిమెంటు పరిశ్రమ
జవాబు ః ఎ

**32. కిందివాటిలో ఏ సంస్థ విదేశీ వాణిజ్యం మరియు పెట్టుబడులు నొక్కి చెబుతోంది?**
ఎ. ఐఎమ్ఎఫ్ బి. ఐబిఆర్‌డి
సి. డబ్ల్యుటిఓ డి. జిఎటిటి
జవాబు ః సి

**33. భారతదేశంలో పెట్టుబడులపై ఉన్న ఆంక్షలను ఏ సంవత్సరంలో తొలగించారు?**
ఎ. 1991 బి. 1998 సి. 2001 డి. 2013-14
జవాబు ః ఎ

**34. భారతదేశం, బంగ్లాదేశ్, శ్రీలంక మరియు భూటాన్ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రపంచబ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ. సుభాష్ గార్గ్ బి. అపర్ణ
సి. ఎ.యస్. అగర్వాల్ డి. మహంతి
జవాబు ః బి

**35. విదేశాల నుండి యుఎస్‌డి 100-బిలియన్ మార్కును దాటిన రెవింటెన్స్‌లను కలిగి ఉన్న ప్రపంచంలో మొదటి దేశం ఏది?**
ఎ. యుఎస్ఏ బి. యుకె
సి. చైనా డి. భారతదేశం
జవాబు ః డి

**36. ఏ కంపెనీ ఇటీవల నవరత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌కి అప్‌గ్రేడ్ చేయబడింది?**
ఎ. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్
బి. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్
సి. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
డి. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ & టూరిజం కార్పోరేషన్ జవాబు ః ఎ

**37. 2022-23 లో లాభం మరియు రుణవృద్ధిలో ఏ బ్యాంకు అగ్రస్థానంలో ఉంది?**
ఎ. బ్యాంక్ ఆఫ్ బరోడా బి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
సి. కెనరా బ్యాంక్ డి. యస్‌బిఐ
జవాబు ః బి

**38. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) 2023-24 ఆర్థిక సంవత్సరానికి భారత దేశ జిడిపి వృద్ధి అంచనా ఎంతకు నిర్ణయించింది?**
ఎ. 4.9% బి. 5.9% సి. 7.9% డి. 8.9%
జవాబు ః బి

**39. ఆర్‌బిఐ పేర్కొన్న విధంగా రుణాలు ఇవ్వడానికి ప్రాధాన్యరంగం కింది వాటిలో ఏది?**
ఎ. విద్య బి. హౌసింగ్
సి. వ్యవసాయం డి. పైవన్నీ
జవాబు ః డి

**40. ఈ క్రింది దేశాలలో సార్క్ సభ్యదేశం కానిది ఏది?**
ఎ. మాల్దీవులు బి. నేపాల్
సి. చైనా డి. ఆఫ్గనిస్తాన్
జవాబు ః సి

**41. 2022లో నీతి ఆయోగ్ కొత్త వైస్-ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ. సుమన్ బెరీ బి. విక్రమ్ సింగ్
సి. మనోజ్‌సోని డి. పామిలా జస్పాల్
జవాబు ః ఎ

**42. సార్క్ ప్రస్తుత సెక్రటరీ జనరల్ ఎవరు?**
ఎ. అహ్మద్ సలీమ్ బి. గోలం సర్వర్
సి. కాంత్ కిషోర్ భార్గవ్ డి. షీల్ కాంత్ శర్మ
జవాబు ః బి


**43. సార్క్ ఏ సంవత్సరంలో స్థాపించబడినది?**
ఎ. 1995 బి. 1965
సి. 2005 డి. 1985
జవాబు ః డి

**44. ప్రస్తుత సార్క్ సంస్థలో ఉన్న సభ్యుల సంఖ్య**
ఎ. 6 బి. 7 సి. 8 డి. 10
జవాబు ః సి
వివరణ ః ప్రారంభంలో సార్క్ సభ్యదేశాలు 7. అయితే ఆఫ్ఘనిస్తాన్ ఏప్రిల్ 3, 2007లో సభ్యత్వాన్ని పొందింది. ప్రస్తుతం సభ్యదేశాలు 8. అవి ఇండియా, నేపాల్, మాల్దీవులు, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, మరియు ఆఫ్ఘనిస్తాన్.

**45. క్రింది సార్క్ సభ్యదేశాల్లో ఉత్తమ హెడ్‌డిఐ ర్యాంక్‌ని కలిగిన దేశం?**
ఎ. భారతదేశం బి. శ్రీలంక
సి. భూటాన్ డి. పాకిస్తాన్
జవాబు ః బి

**46. 2016-17 సంవత్సరానికి సంబంధించి సార్క్ థీమ్ ఏమిటి?**
ఎ. బాలికల సంవత్సరం
బి. ఇయర్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్
సి. సాంస్కృతిక వారసత్వ సంవత్సరం
డి. ఇయర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్
జవాబు ః సి

**47. క్రింది వాటిలో అధిక జనాభా కలిగిన సార్క్ సభ్యదేశం**
ఎ. పాకిస్తాన్ బి. బంగ్లాదేశ్
సి. నేపాల్ డి. ఆఫ్ఘనిస్తాన్
జవాబు ః ఎ




## బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలు - వాటి వివరాలు

**బ్రిక్స్ (బిఆర్ఐసిఎస్) ః**

- బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా మరియు దక్షిణాఫ్రికా) అనేది ప్రపంచంలోని ఐదు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు సంక్షిప్తరూపం.
- బ్రిక్ అనే పదాన్ని 2001లో అప్పటి గోల్డ్‌మన్ సాబ్స్ ఛైర్మన్, ఆర్థికవేత్త జిమ్-ఓ-నీల్ రూపొందించారు.
- మొదటి బ్రిక్ శిఖరాగ్ర సమావేశం 16 జూన్ 2009న రష్యాలోని యెకాటెరిన్ బర్గ్‌లో జరిగింది. సెప్టెంబరు 2010లో న్యూయార్క్‌లో జరిగిన బ్రిక్ విదేశాంగ మంత్రుల సమావేశంలో దక్షిణాఫ్రికా పూర్తి సభ్యునిగా ఆమోదించబడిన తర్వాత బ్రిక్ సమూహం బ్రిక్స్‌గా మార్చబడింది.
- బ్రిక్స్ అనేది ప్రపంచంలోని ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను ఒక చోట చేర్చే ఒక ముఖ్యమైన సమూహం.
- సభ్యదేశాల మధ్య ఎక్కువ ఆర్థిక, భౌగోళిక రాజకీయ ఏకీకరణ మరియు సమన్వయాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్న అధికారిక అంతర్ ప్రభుత్వ సంస్థగా బ్రిక్స్‌ను చెప్పవచ్చు.
- ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటి పాశ్చాత్య ఆధిపత్య ప్రపంచ సంస్థల ప్రభావాన్ని సమతూకం చేయగల భౌగోళిక రాజకీయ కూటమిని ఏర్పాటు చేసే ప్రయత్నంగా బ్రిక్స్‌ను అర్థం చేసుకోవచ్చు.
- బ్రిక్స్‌లో కొత్త సభ్యులు చేరడానికి ఇప్పటికే ఉన్నవారిచే ఏకగ్రీవంగా ఆమోదించబడాలి. సౌదీ అరేబియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్టు, ఇథియోపియా, అర్జెంటీనాలను 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సమ్మిట్‌లో బ్రిక్స్ కొత్త సభ్యదేశాలుగా చేర్చుకుంటున్నట్లు ప్రకటించారు. కొత్త సభ్యత్వాన్ని ప్రతిబింబించేలా సంస్థ పేరును మారుస్తుందని సూచించే ఎటువంటి సంకేతాలు ఇవ్వబడలేదు.
- బ్రిక్స్ అనేది ప్రపంచ జనాభాలో 41%, ప్రపంచ జిడిపిలో 24%, ప్రపంచ వాణిజ్యంలో 16% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. ప్రపంచంలోని మొత్తం భూ ఉపరితలంలో మొత్తం కలిపి 29.3% వైశాల్యాన్ని కలిగి ఉంది.
- బ్రిక్స్ ప్రధాన కార్యాలయం చైనాలోని షాంఘైలో ఉంది.
- బ్రిక్స్ రూపొందించిన బహుపాక్షిక అభివృద్ధి సంస్థలలో ఒకటైన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) విజయవంతంగా పనిచేస్తోంది. దీని ప్రధాన కార్యాలయం చైనాలోని షాంఘైలో ఉంది. ఇది 2012 బ్రిక్స్ 4వ సమ్మిట్ న్యూఢిల్లీలో చర్చించబడింది. 2015లో స్థాపించబడినది.

**ఎన్‌డిబి యొక్క ప్రధాన కార్యాచరణ అంశాలు ః**

1) క్లీన్ ఎనర్జీ, 2) స్థిరమైన పట్టణాభివృద్ధి, 3) బ్రిక్స్ సభ్యదేశాల మధ్య ఆర్థికాభివృద్ధిని సాధించడం, 4) వ్యవసాయం, నీటిపారుదల అభివృద్ధి, 5) రవాణా మౌలిక సదుపాయాలు.

**బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలు - వాటి వివరాలు ః**

**వ.నెం. సంవత్సరం ఆతిథ్య దేశము ముఖ్య అంశము**

1వ బ్రిక్స్ సమ్మిట్ - 2009 రష్యా 2008 ఆర్థిక సంక్షోభంపై చర్చలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సంస్కరణలు
2వ బ్రిక్స్ సమ్మిట్ - 2010 బ్రెజిల్ బ్రిక్స్ సహకార సంస్థల ప్రారంభం
3వ సమ్మిట్ -2011 చైనా దక్షిణాఫ్రికా బ్రిక్‌లో సభ్యత్వం పొందడం, ఆఫ్రికాలో కొత్త వెంచర్లు
4వ సమ్మిట్ - 2012 ఢిల్లీ మౌలిక సదుపాయాల అవసరాలు
5వ సమ్మిట్ - 2013 దక్షిణాఫ్రికా బ్రిక్స్ థింక్ ట్యాంక్ ఏర్పాటు
6వ సమ్మిట్ -2014 బ్రెజిల్ సుస్థిర, సమ్మిళిత వృద్ధి పై చర్చలు.
7వ సమ్మిట్ - 2015 రష్యా ఎన్‌డిబి (న్యూ డెవలప్ మెంట్‌బ్యాంక్) ఒప్పందాలను ఆమోదించడం.
8వ సమ్మిట్ -2016 భారత్ సాంకేతిక, ఆర్థిక అంశాలు (బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్)
9వ సమ్మిట్ -2017 చైనా 2030 సుస్థిర అభివృద్ధి ఎజెండాపై చర్చ
10వ సమ్మిట్ - 2018 దక్షిణాఫ్రికా సుస్థిర అభివృద్ధి & వాతావరణ మార్పులపై చర్చ
11వ సమ్మిట్ -2019 బ్రెజిల్ ఆర్థికవృద్ధి పెంపుపై చర్చలు
12వ సమ్మిట్ - 2020 రష్యా గ్లోబల్ స్టెబిలిటీ, షేర్డ్ సెక్యూరిటీ మరియు ఇన్నోవేటివ్ గ్రోత్ కోసం బ్రిక్స్ పార్టనర్‌షిప్
13వ సమ్మిట్ -2021 భారత్ ఇంట్రా బ్రిక్స్ సహకారం
14వ సమ్మిట్ - 2022 చైనా అత్యున్నత నాణ్యత గల బ్రిక్స్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
15వ సమ్మిట్ - 2023 జోహెన్నెబర్గ్ భవిష్యత్ కోసం విద్య, నైపుణ్యాల అభివృద్ధి, వాతావరణ మార్పులపై చర్చ.

- బ్రిక్స్ విస్తరణ నిర్ణయమే 15వ సమ్మిట్ యొక్క ముఖ్యమైన అంశం.
- ఈ సంస్థలో సభ్యదేశాలుగా చేరేందుకు ఆరు దేశాలను ఆహ్వానించాలని ఈ సదస్సు ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ దేశాలు ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరియు అర్జెంటీనా. ఈ దేశాలు 2024లో బ్రిక్స్‌లో చేరనున్నాయి. అయితే 2024లో బ్రిక్స్ గ్రూపులో చేరేందుకు అర్జెంటీనా నిరాకరించింది.
- 2024, అక్టోబరు 22 నుండి 24 వరకు రష్యా, కజాన్‌లో 16వ బ్రిక్స్ సదస్సును నిర్వహించనుంది. కేవలం ప్రపంచ ప్రయోజనాల కోసం బహు పాక్షికతను బలోపేతం చేయటం అనే థీమ్‌తో 16వ బ్రిక్స్ సదస్సు ఏర్పాటవుతుంది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో డి.ఇడి., బి.ఇడి., పూర్తి చేసి డి.యస్.సి. పరీక్షలకు సన్నద్దమ వుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న డి.యస్.సి. నోటిఫికేషన్ త్వరలో రాబోతోంది. అందులో భాగంగానే జాగ్రఫి నుండి ప్రశ్నల సరళి ఎలా ఉండబోతోందో తెలుసుకుందాం. ప్రశ్నాపత్రం సరళిలో ఎంతో మార్పు వచ్చింది. ఒకప్పుడు డైరెక్టు ప్రశ్నలు ఉండేవి. ప్రస్తుత కాలంలో డైరెక్టు ప్రశ్నలు కాకుండా విద్యార్థి విషయ పరిజ్ఞానాన్ని సమగ్రంగా పరిశీలించే విధంగా ప్రశ్నలు వస్తున్నాయి. ఇటీవల జరిగిన టెట్ పరీక్షలో వచ్చిన ప్రశ్నలలో గమనించినట్లయితే..

**1. భూమి ఆకృతికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి?**

ఎ. భూమి ఖచ్చితమైన గోళాకారంలో ఉంటుంది.

బి. భూమి ఉత్తర, దక్షిణ ధ్రువాల దగ్గర కొద్దిగా నొక్కుకుపోయి ఉంటుంది.

సి. గ్లోబులు భూమి ఆకారాన్ని ఖచ్చితంగా చూపిస్తాయి.

డి. భూమధ్యరేఖ వద్ద భూమి కొద్దిగా ఉబ్బినట్లు ఉంటుంది.

1. ఎ,బి,సి మాత్రమే
2. బి మరియు డి మాత్రమే
3. ఎ మరియు సి
4. ఎ,సి,డి మాత్రమే

జవాబు : 2

**2. భారతదేశంలో జనపనార పరిశ్రమకు సంబంధించి క్రిందివాటిని పరిగణించండి?**

ఎ. ప్రపంచ జనపనార వస్తు ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానం వహిస్తుంది.

బి. ప్రపంచ జనపనార వస్తు ఎగుమతిలో భారతదేశం మొదటిస్థానం వహిస్తుంది.

సి. భారతదేశంలో జనపనార పరిశ్రమ పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీనదీ తీరంవెంట కేంద్రీకృతమైంది.

డి. పర్యావరణానికి హాని కల్గించడం వల్ల జనపనార పదార్థాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గుతుంది.

1. ఎ మరియు బి
2. బి,సి మరియు డి
3. ఎ మరియు సి
4. ఎ,సి మరియు డి

జవాబు : 3


పై విధంగా ప్రశ్నలు ఒక అంశం గురించి విద్యార్థి యొక్క సంపూర్ణ పరిజ్ఞానాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నలు వస్తున్నాయి. కావున ఒక అంశం గురించి ఏవో కొన్ని ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకుంటే సరిపోదు. అంశానికి సంబంధించిన సంపూర్ణమైన విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి.

**జాగ్రఫీకి సంబంధించిన అంశాలు :**

- పటాల అధ్యయనం & విశ్లేషణ, వివిధ రకాల పటాలను అర్థం చేసుకోవడం
- గ్లోబు - భూమికి నమూనా
- సూర్యుడు-శక్తి వనరు
- భూమి-మనం
- భూమి-ఆవరణలు
- వాతావరణం
- జలావరణం
- భూ చలనాలు & ఋతువులు
- భూ స్వరూపాలు
- ధృవ ప్రాంతాలు
- మహాసముద్రాలు-చేపలు పట్టడం
- యూరప్
- ఆఫ్రికా
- అడవులు, వినియోగం & సంరక్షణ
- ఖనిజాలు & గనులు
- వర్షం-నదులు
- చెరువులు-భూగర్భ జలాలు
- భారతదేశం - భౌగోళిక స్వరూపం
- భారతదేశం-శీతోష్ణస్థితి
- భారతదేశం-నదులు-నీటివనరులు
- భారతదేశం-వ్యవసాయం
- భారతదేశం-పరిశ్రమలు
- భారతదేశం-జనాభా
- ప్రజలు-నివాస ప్రాంతాలు-వలసలు
- కృష్ణా డెల్టాలోని ఒక గ్రామం పెనమకూరు
- డోకూర్ - పీఠభూమిలో ఒక గ్రామం
- పెనుగోలు - కొండలలోని ఒక గ్రామం
- నేటి వ్యవసాయం
- వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం
- విపత్తులు-నిర్వహణ

**డిఎస్‌సి యుద్ధం-సిద్ధంకండి...**

- 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అంశాలు అన్నీ చదవాలి.
- ఇంటర్మీడియెట్ పుస్తకాల జాగ్రఫీ నుండి కూడా ప్రశ్నలు రావటానికి అవకాశం ఉన్నది.
- జాగ్రఫీ సబ్జెక్టు చదివేటపుడు మ్యాపులు, అనుగుణంగా అట్లాస్‌ను ఉపయోగించి చదువుకోవాలి.
- 6వ తరగతి నుండి ఇంటర్‌మీడియెట్ వరకు తెలుగు అకాడమీ పుస్తకాలను ప్రతి వాక్యాన్ని క్షుణ్ణంగా చదవాలి.
- డిఎస్‌సికి అకాడమీ పుస్తకాల పరిధి వరకు మ్యాపు అడుగుతాడు.
- ప్రాక్టీస్ పేపర్స్‌కి మార్కెట్లో శ్రీ అనూ పబ్లికేషన్స్, యస్ & యస్ పబ్లికేషన్స్ ఉపయోగించుకోవచ్చు.
- పట నైపుణ్యాల పైన ప్రశ్నలు అడగవచ్చును.
- నదులు, పర్వతాలు వరుసక్రమంలో అడగటానికి ఎక్కువ అవకాశం ఉన్నది.




- ఆంధ్రప్రదేశ్ నుండి కోల్‌కత్తా వెళ్తున్నపుడు ఏ రకమైన అడవులు వస్తాయి అని వరుసక్రమంలో అడగవచ్చును.
- నేలలు, రకాలు, స్వభావాలు గురించి ప్రశ్న అడగవచ్చును.
  ఉదా: ఒండ్రు మట్టిలో ఫాస్ఫరస్ మూలకాల గురించి అడగవచ్చు.
- భూగోళశాస్త్రం అనగా విశ్వం, భూమి, మానవుడు వీటి మధ్య గల సంబంధాన్నే భూగోళశాస్త్రం అంటారు.

**1. క్రింది వాటిని జతపరుచుము**

| అడవులు | పెరిగే ప్రాంతం |
|---|---|
| ఎ. మడ అడవులు | 1. చాలా తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత ఉండే ప్రాంతాలు. |
| బి. ముళ్ళ అడవులు | 2. కొన్ని నెలల పాటు వర్షాలు పడి, సం.లో అధిక భాగం పొడిగా, వెచ్చగా ఉండే ప్రాంతాలు. |
| సి. ఆకురాల్చే అడవులు | 3.ఎక్కువ వర్షపాతం, ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతాలు |
| డి. సతతహరిత అడవులు | 4. సముద్ర అలల ప్రభావిత ప్రాంతాలు. |

1. ఎ-2, బి-3, సి-4, డి-1
2. ఎ-3, బి-2, సి-1, డి-4
3. ఎ-4, బి-1, సి-2, డి-3
4. ఎ-4, బి-3, సి-1, డి-2

సమాధానం : 3

**2. తెలంగాణ రాష్ట్రంలో 'బంజార' జాతి గిరిజన తెగలు ఏ జిల్లాలో కలరు?**

1. ఆదిలాబాద్
2. మంచిర్యాల
3. ములుగు
4. మహబూబాబాద్

సమాధానం : 4

**3. క్రింది ప్రవచనాలలో సరికానిది గుర్తించండి?**

ఎ. మన రాష్ట్రంలో పశ్చిమాన ఎగువ తెలంగాణ పీఠభూమి ఉన్నది.

బి. దిగువ తెలంగాణ పీఠభూమి తూర్పు వైపుకు వాలి ఉంది.

సి. దిగువ తెలంగాణ పీఠభూమిలో గల జిల్లాలు సంగారెడ్డి, మహబూబ్‌నగర్

1. ఎ మాత్రమే
2. ఎ మరియు బి
3. సి మాత్రమే
4. బి మరియు సి

సమాధానం : 3

**4. క్రింది వాటిలో సరైన జతను గుర్తించండి?**

అంశాలు - పటంలో చూపించడానికి ఉపయోగించునవి

ఎ. సామాజిక ఆర్థిక - పటాల రంగులలో ముదురు నుండి లేతరంగు వరకు ఉపయోగించవచ్చు.

బి. గణాంక వివరాలు - చుక్క పద్ధతి, వృత్తాలు, రేఖాపటం, చార్టులు

సి. అధికారిక విషయ నిర్దేశిత పటాలు - చుక్కలు, గీతలు, సంకేతాలు

1. ఎ మాత్రమే
2. బి మాత్రమే
3. బి,సి
4. ఎ మరియు బి

సమాధానం : 2

**5. క్రింది వ్యాఖ్యానాలను పరిశీలించి వాటిలో వాస్తవము కానిదాన్ని వాటిని గుర్తించుము.**

ఎ. నైరుతి ఋతుపవనాలు తూర్పు కనుమలను దాటి రావటం వల్ల తెలంగాణ లో అధిక వర్షం ఉంటుంది.

బి. మే నుండి అక్టోబరు నెలల్లో బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాన్లు వల్ల ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తాయి.

సి. వేసవికాలంలో సముద్రంలో ఏర్పడే తక్కువ ఉష్ణోగ్రతలు వల్ల ఈ తుఫానులు ఏర్పడతాయి.

1. ఎ 2. బి 3. సి 4. ఎ & బి

సమాధానం : 3

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. భారతదేశంలో ఏ పాప పుట్టిన రోజు తర్వాత ప్రపంచ జనాభా 700 కోట్లకు చేరింది?**

1. బేబి హర్ష
2. బేబి ఇందిరా
3. బేబి నర్గిస్
4. బేబి నర్గాస్

**2. భారతదేశాన్ని నిలువునా రెండు సమాన భాగాలుగా వేరుచేస్తున్న జాతీయ రహదారి?**

1. ఎన్‌హెచ్5
2. ఎన్‌హెచ్6
3. ఎన్‌హెచ్7
4. ఎన్‌హెచ్8

**3. సింద్రీ అనే ప్రాంతం దేనికి ప్రసిద్ధి**

1. అల్యూమినియం
2. ఎరువులు
3 కాగితం
4. సిమెంట్

**4. ఏ రాష్ట్రాన్ని రూర్ ఆఫ్ సౌత్ ఇండియా అంటారు?**

1. కర్ణాటక
2. తమిళనాడు
3. గోవా
4. ఒడిసా

**5. అడ్‌సాలి అనే రకమైన చెరుకును ఎక్కడ పండిస్తున్నారు?**

1. పూణే
2. అలహాబాద్
3. నిజామాబాద్
4. విశాఖపట్నం

**6. నవీన ఒండలి మైదానాలను ఏమని పిలుస్తారు?**

1. బాబర్
2. భంగర్
3. టెరాయి
4. ఖాదర్

**7. గఫార్‌బాతా సంరక్షణ కేంద్రం ఎక్కడ ఉంది?**

1. ఒడిస్సా
2. తమిళనాడు
3. గుజరాత్
4. కర్ణాటక

**8. తాపీ మేస్త్రీలు నిర్మించిన ప్రాజెక్టు ఏది?**

1. బాక్రా నంగల్
2. నాగార్జున సాగర్
3. హీరాకుడ్
4. తెహ్రీ

**9. వాతావరణ అధ్యయన శాస్త్రం**

1. క్లైమోటాలజీ
2. సిస్మోలజీ
3. మెటియోరాలజీ
4. జియోలజీ

**10. భూతల స్వర్గం అని దేనిని పిలుస్తారు?**

1. దిహంగ్ లోయ
2. కె2
3. కృష్ణగిరి శిఖరం
4. కాశ్మీర్ లోయ

**11. మూడు దేశాలతో సరిహద్దు ఉన్న రాష్ట్రం?**

1. సిక్కిం
2. అరుణాచల్ ప్రదేశ్
3. పశ్చిమ బంగా
4. పైవన్నీ

**12. సరైన జతను గుర్తించండి?**

1. ఎవరెస్ట్-నేపాల్-8848.86 మీ.
2. కె2-పాక్ ఆక్రమిత కాశ్మీర్ - 8611 మీ.
3. కాంచన్ గంగా - సిక్కిం - 8598 మీ.
4. పైవన్నీ సరైనవే

**13. క్రిందివానిలోఋతుపవన అరణ్యాలని వేటినంటారు?**

1. సతత హరిత అరణ్యాలు
2. ఆకురాల్చే అడవులు
3. చిట్టడవులు
4. టైడల్ అడవులు

**14. చమురు శుద్ధి కర్మాగారాలు ఉన్న ప్రాంతం - రాష్ట్రాలకు సంబంధించి క్రింది వాటిలో సరికానిది ఏది?**

1. కోయలి - ఉత్తరప్రదేశ్
2. బరౌని - బీహార్
3. బటెండా-పంజాబ్
4. బోంగైగావ్-అసోం

**15. క్రింది వాటిలో సరికాని జత ఏది?**

1. చంద్రలోయ - హిమాచల్ ప్రదేశ్
2. పెంచ్‌లోయ - మధ్యప్రదేశ్
3. మాకుమ్ - అసోం
4. ధర్మనగిరి - ఉత్తరప్రదేశ్

**16. కచ్ అనగా**

1. తాబేలు ఆకారం
2. కోడి మెడ ఆకారం
3. కుక్కమూతి ఆకారం
4. నోరు తెరిచే ఆకారం

**17. సీతమ్మ కొండ అని దేనికి పేరు?**

1. యారాడ కొండ
2. జిందగడ
3. అరోమ కొండ
4. అరకులోయ

**18. వసంతఋతువు ఏ నెలలో వస్తుంది?**

1. నవంబర్, డిసెంబర్
2. అక్టోబరు, నవంబర్
3. మార్చి, ఏప్రిల్
4. జనవరి - ఫిబ్రవరి

**19. క్రింది వాటిలో సరియైన జత ఏది?**

1. మలబార్ తీరం-లాగూన్లు
2. కెనడా తీరం - కయ్యాలు
3. కాండ్లా తీరం - ఆటుపోటులు
4. పైవన్నీ సరైనవే

**20. క్రింది వానిలో ఆరోహణ క్రమంలో పెట్టండి**

1. గోవా, సిక్కిం, త్రిపుర, నాగాలాండ్
2. నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, గోవా
3. రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్
4. పైవన్నీయు సరైనవే

**జవాబులు :** 1)4, 2)3, 3)2, 4)1, 5)3, 6)4, 7)1, 8)2, 9)3, 10)4, 11)4, 12)4, 13)2, 14)1, 15)4, 16)1, 17)2, 18)3, 19)4, 20)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CODING-DECODING

**కోడింగ్ - డీకోడింగ్ అంటే ఏమిటి?**

- కోడింగ్ అంటే కొన్ని పదాలు మరియు అక్షరాలను సంకేతాల రూపంలో రాయడం.
- డీ కోడింగ్ అంటే ఇచ్చిన కోడింగ్ పదాలు మరియు అక్షరాలను అసలు రూపంలోకి మార్చే ప్రక్రియ.

**కోడింగ్-డీకోడింగ్ ఎందుకు నేర్చుకోవాలి?**

ప్రస్తుతం మనం అందరం పోటీ పరీక్షల యుగంలో ఉన్నాము. ప్రాథమిక విద్యాస్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు గల అన్ని పోటీ పరీక్షలలో కోడింగ్-డీకోడింగ్ మరియు రీజనింగ్ అంశాలు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నాయి.

**కోడింగ్-డీకోడింగ్ రహస్యం ఏమిటి?**

ఆంగ్లభాష అక్షరాలను వివిధ రూపాలలో సంకేతాల ద్వారా అమర్చడం మరియు అక్షరాలు, అంకెలను వివిధ రకాలుగా మార్పిడి చేసి విభిన్న పద్ధతులలో సమాచారమును కంప్యూటర్ భాష ద్వారా సమాజానికి కోడ్ (పరిభాషలో వివరించడం) ఆంగ్లభాషలో అక్షరాలను అంకెల ద్వారా సంకేత భాషలో వివరంగా ఇలా రాయాలి.

ప్రతి అక్షరానికి కోడ్ భాషలో ఒక అంకెని ఇస్తారు.

| అక్షరం | అంకె |
|---|---|
| A | 1 |
| B | 2 |
| C | 3 |
| D | 4 |
| E | 5 |
| F | 6 |
| G | 7 |
| H | 8 |
| I | 9 |
| J | 10 |
| K | 11 |
| L | 12 |
| M | 13 |
| N | 14 |
| O | 15 |
| P | 16 |
| Q | 17 |
| R | 18 |
| S | 19 |
| T | 20 |
| U | 21 |
| V | 22 |
| W | 23 |
| X | 24 |
| Y | 25 |
| Z | 26 |

- ఈ విధంగా అక్షరానికి కోడ్ అంకెలు రూపంలో ఇచ్చారు.
- ఇందులో అక్షరాలను అవరోహణ మరియు ఆరోహణ క్రమంలో అంకెలుతో పాటు రాయాలి.
- ఆంగ్ల వర్ణమాల అక్షరాలను అంకెలతో కోడింగ్ అంటే సంకేత భాషలో రాయాలి.
- A-1వ స్థానం, B-2వ స్థానం... ఇలా Z-26వ స్థానం. ఇప్పుడు పట్టిక రూపంలో అమర్చాలి.

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| N | O | P | Q | R | S | T | U | V | W | X | Y | Z |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |

ఇప్పుడు ABCD లకు బదులుగా అంకెలను కోడ్ చేసి ఇలా రాయాలి.
A-1, B-2, C-3,D-4... , Z-26 కోడ్ భాషలో ఉంటాయి.

ఇప్పుడు అక్షరాలను అంకెలతో కోడ్ భాషలో ఎలా రాయాలో క్లుప్తంగా వివరించాము.

అక్షరాలను, అంకెలను వ్యతిరేక పద్ధతిలో కోడ్ భాషలో ఇలా రాయాలి.

**వ్యతిరేక పద్ధతిలో కోడింగ్ ఎలా చేయాలి?**

- ఆంగ్లభాషా అక్షరాలు 26 అయితే (ఎ నుండి జడ్ వరకు)
- జడ్ యొక్క స్థాన విలువ (A-Z వ్యతిరేక విలువ)
  27-1=26వ స్థానం Z విలువ
  ఇందులో
- A=1 అంటే 27-1=26
  ఇదే విధంగా
- 27-2=25 అంటే A=25
  A వ్యతిరేక విలువ.

27-3=24 - X
27-4=23 -W
27-5=22 -V
27-6=21 -U
27-7=20 - T
27-8=19 - S
27-9=18 - R
27-10=17 - Q
27-11=16 - P
27-12=15 - O
27-13=14 - N
27-14=13 - M
27-15=12 - L
27-16=11 - K
27-17=10 - J
27-18=9 - I
27-19=8 - H
27-20=7 - G
27-21=6 - F
27-22=5 - E
27-23=4 - D
27-24=3 - C
27-25=2 - B
27-26=1 - A

పైన ఇచ్చిన వివరణ ద్వారా కోడ్ భాషలో ఇలా రాయాలి.

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M |
| Z | Y | X | W | V | U | T | S | R | Q | P | O | N |


**Opposit Letter గుర్తు పెట్టుకోవడం ఎలా?**

కోచింగ్‌లో మనకు నచ్చిన విధంగా సులభపద్ధతిలో ఇలా రాయవచ్చు.

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M |
| Z | Y | X | W | V | U | T | S | R | Q | P | O | N |
| N | O | P | Q | R | S | T | U | V | W | X | Y | Z |
| M | L | K | J | I | H | G | F | E | D | C | B | A |

A కి Code --> A to Z
B కి Code --> B-Y (BOY)
C కి Code --> CRUX (C-X)
D కి Code --> DOWN (D-W)
E కి Code --> Evening (E-V)
F కి Code --> For U (F-U)
G కి Code --> GET (G-T)
H కి Code --> High School (H-S)
I కి Code --> IR-8 (I-R)
J కి Code --> Jack & Queen (J-Q)
K కి Code --> KAPPI (K-P)
L కి Code --> LOW (L-O)
M కి Code --> MAN (M-N)

ఈ విధంగా ఎ నుండి జడ్ వరకు ప్రతి లెటర్‌కి ఒక ఆపోజిట్ లెటర్‌ను రాశాము. ఇది కోడింగ్ చేసేటప్పుడు చాలా విధాలుగా ఉపయోగపడుతుంది. అన్ని పోటీ పరీక్షలలో ఇలాంటివి అడుగుతుంటారు.





కోడింగ్‌లో మొదటగా అక్షరాలకు అంకెలను ఎలా రాయాలి?

1. CAN అనే పదాన్ని అంకెలతో ఎలా కోడ్ చేస్తారు?
   ఎ. 3,2,12 బి. 3,1,14
   సి. 2,3,13 డి. 1,3,14
   సొల్యూషన్ ః
   ఇచ్చిన పదం CAN
   ఇందులో C=3, A=1, N=14
   వాటి స్థాన విలువ ప్రకారం రాస్తే
   CAN= 3,1,14 ( బి )
2. BAT అనే పదాన్ని కోడ్ భాషలో ఎలా రాయాలి?
   ఎ. 2,1,20 బి. 2,1,19
   సి. 1,2,20 డి. 1,2,18
   సొల్యూషన్ ః
   ఇచ్చిన పదం BAT
   ఇందులో B=2, A=1, T=20
   BAT= 2,1,20 ( ఎ )
3. REDDIRAMU అనే పదాన్ని కోడ్ భాషలో ఎలా రాయాలి?
   ఎ. 18,5,4,4,8,18,1,13,21
   బి. 5,18,4,4,8,18,1,13,21
   సి. 17,5,4,4,8,18,1,13,20
   డి. 18,5,4,4,9,18,1,13,21
   సొల్యూషన్ ః
   REDDIRAMU ఇందులో అక్షరాలకు జాగ్రత్తగా కోడ్ నెంబర్ ఇవ్వాలి.
   R = 18
   E = 5
   D = 4
   D = 4
   I = 9
   R = 18
   A = 1
   M = 13
   U = 21
   R E D D I R A M U
   18 5 4 4 9 18 1 13 21
   జవాబు ః 18,5,4,4,9,18,1,13,21
4. **ENGINEERING అనే పదానికి అంకెలలో కోడింగ్ రాయండి?**
   ఎ. 5,13,7,1,14,5,5,17,1,13,7
   బి. 13,5,7,1,14,5,5,17,1,13,7
   సి. 5,14,7,9,14,5,5,18,9,14,7
   డి. 5,13,8,9,14,5,5,18,9,14,7
   సొల్యూషన్ ః ENGINEERING అనే పదములో అక్షరాలు రిపీట్ అయినాయి. అందువల్ల అంకెలను సులువుగా గుర్తు పెట్టుకోవచ్చు.
   ENGINEERING లో
   E = 5
   N = 14
   G = 7
   I = 9
   N = 14
   E = 5
   E = 5
   R = 18
   I = 9
   N = 14
   G = 7
   E N G I N E E R I N G
   5 14 7 9 14 5 5 18 9 14 7
   జవాబు ః 5,14,7,9,14,5,5,18,9,14,7
5. **కోడ్ భాషలో COMMUNICATION కు నెంబర్స్‌లో రాయండి.**
   సొల్యూషన్ ః ఇచ్చిన పదం COMMUNICATION అంకెలతో రాస్తే
   C = 3
   O = 15
   M = 13
   M = 13
   U = 21
   N = 14
   I = 9
   C = 3
   A = 1
   T = 20
   I = 9
   O = 15
   N =14
   ఎ. 3,15,13,13,20,14,9,3,1,20,9,15,14
   బి. 3,15,13,14,20,15,9,3,1,20,9,15,14
   సి. 3,13,15,14,20,15,9,3,1,20,9,15,14
   డి. 3,14,15,14,20,14,9,3,1,20,9,15,14
   C O M M U N I C A T I O N
   3 5 13 13 20 14 9 3 1 20 9 15 14
   జవాబు ః 3,15,13,13,20,14,9,3,1,20,9,15,14

- కోడింగ్ మరియు డీకోడింగ్‌లో అక్షరాలను మరియు అంకెలను గుర్తు పెట్టుకోవటానికి కొన్ని టిప్స్ ఇస్తున్నాను.
- ఇంగ్లీష్‌లో ఓవెల్స్ AEIOU ఉంటాయి. ఇందులో
- A =1, E=5, I=9, O=15, U=21
- EJOTY ఇందులో
- E=5, J=10,O=15, T=20, Y=25

ఇలా కాకుండా మీ పేర్లకు లెటర్లు మరియు నెంబర్స్ రాసి గుర్తు పెట్టుకోవచ్చు.

**( tobe continued....)**



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

# అంతర్జాతీయం

## జూన్ 24 - జూన్ 30

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని (ఐఎస్ఎస్) అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) 2030 నాటికి విచ్ఛిన్నం చేయడానికి ప్రణాళిక రూపొందించింది. అంతరిక్ష కేంద్రాన్ని తిరిగి భూమికి తీసుకు వచ్చేందుకు ఒక భారీ వ్యోమనౌక(డీఆర్బిట్ వెహికిల్)ను తయారుచేసే బాధ్యతను ఎలాన్ మస్క్కు చెందిన స్పేస్ఎక్స్కు అప్పగించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉపయోగించిన పరికరాలు చాలా వరకు కాలం చెల్లిపోవటం, ఇందులో నుంచి గ్యాస్, కూలెంట్ వంటివి లీక్ అవుతుండటం దీనికి కారణం. ఐఎస్ఎస్ను 1998 నవంబరు 20న భూమి నుంచి ప్రయోగించారు. ఇప్పటివరకు 19 దేశాలకు చెందిన 244 మంది వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు.
- ఫ్రాన్స్ ఎన్నికల్లో వామపక్ష లేదా రైటిస్ట్ పార్టీలు అధికారంలోకి వస్తే దేశంలో అంతర్యుద్ధం మొదలయ్యే ప్రమాదం ఉందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రాన్ హెచ్చరించారు.
- ఐదేండ్లకుపైగా లండన్ జైల్లో గడిపిన వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజే విడుదలై తన స్వదేశం ఆస్ట్రేలియా చేరుకున్నారు.
- చంద్రుని ఆవలి భాగం ఉపరితలాన్ని పరిశోధించేందుకు గత నెలలో చైనా ప్రయోగించిన 'చాంగే-6' లూనార్ ప్రోబ్ అక్కడి మట్టి నమూనాలను తీసుకుని విజయవంతంగా భూమికి తిరిగొచ్చింది.
- అంతరిక్ష కేంద్రం నుంచి జూన్ 26వ తేదీన తిరిగి రావాల్సిన సునీత విలియమ్స్ ప్రయాణం సాంకేతిక సమస్యల కారణంగా వాయిదా పడింది. అంతరిక్ష కేంద్రానికి అత్యంత సమీపంలో రష్యాకు చెందిన ఓ పనికిరాని ఉపగ్రహానికి చెందిన వంద శకలాలు పడి ఉండడంతో ఆమె యాత్రకు ఆటంకాలు కలుగుతున్నాయి. సునీత విలియమ్స్కు ఇది మూడో అంతరిక్ష యాత్ర. ఆమె 1998లో నాసాకు ఎంపికయ్యారు. 2006లో తొలిసారి అంతరిక్ష యాత్ర చేశారు. 2012లో మరోసారి అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఇప్పటివరకు ఆమె 50 గంటల 40 నిముషాల స్పేస్ వాక్ చేశారు. 322 రోజుల పాటు అంతరిక్షం లోనే గడిపారు.

# రాష్ట్రీయం

## జూన్ 24 - జూన్ 30

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన చైర్మన్గా తెలుగు వ్యక్తి చల్లా శ్రీనివాసులు శెట్టి నియమితులవుతున్నారు.
- సింగరేణి సీఎండీ బలరాంనాయక్కు ప్రతిష్టాత్మక ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు లభించింది. ఆయన సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమేగాకుండా తానే స్వయంగా 18వేలకు పైగా మొక్కలు నాటారు.
- దేశంలోనే అతిపెద్ద పశువైద్యశాలగా గుర్తింపు పొందిన మా సరస్వతి పశువైద్యశాల హైదరాబాద్లో ఫెసిలిటీ సెంటర్ను సత్యం శివం సుందరం గోశాలలో ప్రారంభించనుంది.
- కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్గా అతుల్జైన్ను నియమిస్తూ కేంద్ర జలశక్తిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# జాతీయం

## జూన్ 24 - జూన్ 30

- కేంద్రం తీసుకువచ్చిన క్రిమినల్ చట్టాలు జూలై ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో కేంద్రం కొత్తగా చట్టాలను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. కేంద్రం నిర్ణయంతో ఇండియన్ పీనల్ కోడ్ (IPC), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (CrPC), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ న్యాయ సంహిత (BNS), భారతీయ నాగరిక్ సురక్ష (BNSS), భారతీయ సాక్ష్య అధినియమ్ (BSA) అమలులోకి రాబోతున్నాయి.
- వైద్య విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్ష (నీట్) విధానాన్ని ఎత్తేయాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, రాహుల్ గాంధీతోపాటు ఎనిమిది రాష్ట్రాల సీఎంలకు ఆయన






# వీక్లీ రౌండప్

- ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి మన్ కీ బాత్లో నరేంద్ర మోదీ మరో మారు అరకు కాఫీని ప్రశంసించారు.
- పోలవరం ప్రాజెక్టులో కీలక సాంకేతిక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో విదేశీ నిపుణుల బృందం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చింది.

లేఖలు రాశారు. అలాగే నీట్ నుంచి తమిళనాడును మినహాయించాలని పునరుద్ఘాటించారు
- బీహార్కు ప్రత్యేక హోదా ఇవ్వాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) డిమాండ్ చేసింది.
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ పరువునష్టం కేసు నమోదు చేశారు



- లోక్సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఎంపికయ్యారు.
- భారత్లో మైనారిటీలపై ద్వేషం పెరుగుతోందని మత స్వేచ్ఛపై అమెరికా విదేశాంగ శాఖ ఒక నివేదికను విడుదల చేసింది.
- భూ కుంభకోణం కేసులో అరెస్టయిన జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ రాంచీలోని బిర్సా ముండా జైలు నుంచి విడుదలయ్యారు.
- ఈ యేటి పెన్ పింటర్ ప్రైజ్ అవార్డును అరుంధతీ రాయ్ గెలుచుకున్నారు. నోబెల్ గ్రహీత, రచయిత హరాల్డ్ పింటర్ జ్ఞాపకార్థం పెన్ పింటర్ అవార్డును బహుకరిస్తారు.
- 18వ లోక్సభ స్పీకర్గా అధికార ఎన్డీయే కూటమి బలపర్చిన అభ్యర్థి, బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కే సురేశ్పై ఆయన గెలుపొందారు.
- కేరళ పేరును 'కేరళం'గా మార్చాలని ప్రతిపాదిస్తూ ఆ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.
- 18వ లోక్సభ తొలి సమావేశాలు మొదలయ్యాయి. 24, 25 తేదీల్లో ఇటీవల లోక్సభ ఎన్నికల్లో కొత్తగా ఎంపీలుగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. 27న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగ ధన్యవాద తీర్మానంపై చర్చ జూన్ 28న ప్రారంభం అవుతుందని, ప్రధాని మోదీ జూలై 2 లేదా 3న చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.
- రాష్ట్రపతి ముర్ము రాష్ట్రపతి భవన్లో ప్రొటెం స్పీకర్గా నియమితులైన భర్తృహరి మహతాబ్ చేత ప్రమాణం చేయించారు.
- ఇండియన్ ఆర్మీ చీఫ్గా జనరల్ ఉపేంద్ర ద్వివేది బాధ్యతలు స్వీకరించారు
- వెస్టిండీస్లోని బ్రిడ్జ్టౌన్లో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ అత్యంత హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', మొత్తం టోర్నీలో 15 వికెట్లు సాధించిన బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి.

# విద్య, ఉద్యోగ సమాచారం

**జులై 18 నుంచి తెలంగాణ డీఎస్సీ పరీక్షలు**

తెలంగాణ డీఎస్సీ పరీక్ష షెడ్యూల్ వెల్లడించారు. దీని ప్రకారం జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించి త్వరలోనే హాల్ టికెట్లు కూడా వెలువడనున్నాయి.

**ఏపీ ఎంసెట్ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్లో ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి ఏపీ ఈఏపీసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభమవుతుంది. ఆన్ లైన్ విధానంలో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లిపు ప్రక్రియ జులై 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతుంది, జులై 7వ తేదీ లోపు పూర్తి చేయవలసి ఉంటుంది. విద్యార్థులు వివరాలను అధికారిక వెబ్సైట్ https://cets.apsche.ap.gov.in/ లోచూడొచ్చు.

**AP EAPCET కౌన్సెలింగ్ షెడ్యూల్ :**

- జులై 1 నుంచి జూలై 7, 2024 - ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు
- జులై 4 నుండి 10 వరకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్
- జులై 8 నుండి 12 వరకు - వెబ్ ఆప్షన్ల ఎంపిక
- జులై 13, 2024 - ఆప్షన్ల మార్పునకు అవకాశం
- జులై 16 వ తేదీన సీట్ల కేటాయింపు
- జులై 17 నుంచి 22 - సెల్ఫ్ జాయినింగ్, కాలేజీల్లో రిపోర్టింగ్
- జులై 19వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం.

ఏపీ ఈఏపీసెట్-2024 పరీక్షలు 142 పరీక్ష కేంద్రాల్లో మే 16 నుంచి 23 వరకు జరిగాయి. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 3,62,851 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 3,39,139 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈఏపీ సెట్లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ కల్పించి వీటి ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు.



**యూజీసీ నెట్ కొత్త పరీక్షల షెడ్యూల్**

యూజీసీ నెట్ 2024 పరీక్షకు సంబంధించిన నూతన తేదీలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం యూజీసీ నెట్ 2024 పరీక్షలు ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 4 వరకు జరుగుతాయి. దానితో పాటు రద్దయిన, వాయిదా పడిన ఇతర పరీక్షలకు సంబంధించిన వివరాలను కూడా వెల్లడించింది. తాజా షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 21వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ మధ్య యూజీసీ నెట్ పరీక్ష నిర్వహిస్తారు. సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ - 2024 పరీక్షను జులై 25 నుంచి 27 వరకు, ఎన్సెట్ పరీక్షను జులై 10వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. పెన్ను, పేపర్కు బదులుగా ఈ సారి కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహిస్తారు. ఆల్ ఇండియా ఆయుష్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ పరీక్ష 2024ను షెడ్యూల్ ప్రకారం జులై 6వ తేదీన నిర్వహిస్తారు.

**డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఫలితాలు విడుదల...**

ఆంధ్రప్రదేశ్లో ఎడ్యుకేషనల్ సర్వీసులో 38 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి మే 25న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. మెయిన్ పరీక్ష తేదీని త్వరలో వెల్లడిస్తామని ఏపీపీఎస్సీ తెలిపింది. అభ్యర్థులు పూర్తి వివరాలను https://portal-psc.ap.gov.in వెబ్ సైట్లో తెలుసుకోవచ్చు.

**తెలంగాణ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశాల గడువు పొడిగింపు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి అన్ని రకాల కాలేజీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు జులై 31వ తేదీ వరకు అవకాశం కల్పిస్తూ గడువు తేదీని పొడిగించారు.

**ఆంధ్రప్రదేశ్ పదో తరగతి మార్కుల మెమోలు విడుదల..**

ఆంధ్రప్రదేశ్ పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలలో మొత్తం 62.21 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1,07,883 మంది పరీక్షలు రాయగా వీరిలో 67,115 మంది ఉత్తీర్ణులైనారు. ఈ పరీక్షలకు సంబంధించిన మార్కుల షార్ట్ మెమోలను వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు.

**హెచ్సీఎల్లో 56 పోస్టుల భర్తీ**

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్సీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

మొత్తం ఖాళీలు: 56

పోస్టులు: జూనియర్ మేనేజర్ (మైనింగ్, ఎలక్ట్రికల్, కంపెనీ సెక్రటరీ, ఫైనాన్స్, హెచ్ఆర్ విభాగాలు)

ఆన్లైన్ దరఖాస్తు చివరితేదీ: జూలై 22,2024

వెబ్సైట్: www.hindustancopper.com

**సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షల ఫలితాలు**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షల ఫలితాలు 2024 విడుదలయ్యాయి అభ్యర్థులు ఫలితాలను యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ https://upsc.gov.in లో చెక్ చేసుకోవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 79,043 మంది దరఖాస్తు చేస్తే 42,560 (53.84 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 13.4 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. షెడ్యూల్ ప్రకారం యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్షలు సెప్టెంబర్ 20 నుంచి జరగాలి.

**435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ**

తెలంగాణలో 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టుల భర్తీకి జులై 2వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమై జులై 11వ తేదీతో ముగుస్తుంది. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://mhsrb.telangana.gov.in/MHSRB/home.htm వెబ్సైట్ చూడొచ్చు.